
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం
కామారెడ్డి
శుక్రవారం 24 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**తాడ్వాయి జనవరి 23 ప్రజా జ్యోతి** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడ్వాయి మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళు లర్పించారు . నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్రావు ,నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ నర్సింలు, విడీసీ అధ్యక్షుడు మేకల రాజు, జెడ్ పి హెచ్ ఎస్ తాడ్వాయి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ప్రభుత్వ పథకాల..
# అమలులో ప్రాధాన్యత




### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి) అర్హులైన నిరు పేదలకు ప్రభుత్వ పథకాలు అమలులో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం గాంధారి మండలం మాధవపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల అమలు నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు ఈ నెల 26 నుండి అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. భూములు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించడం జరుగుతుందని, ఉపాధి జాబ్ కార్డు కలిగి ఉండి, 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు పనులు చేసి ఉండాలని తెలిపారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ
# పథకాలు అందుతాయి

### - అదనపు రెవెన్యూ కలెక్టర్



రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి) అర్హులైన పేదలకు పథకాలు అమలు పరచడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) అన్నారు. గురువారం కామారెడ్డి మండలం నర్శన్నపల్లి, తాడ్వాయి మండలం సంతాయిపేట్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల

## ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ

### - రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ విక్టర్



**తాడ్వాయి జనవరి 23 ప్రజా జ్యోతి**
పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ విక్టర్ అన్నారు. గురువారం సంతపేట గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పతకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు పెట్టుకొని వారు మళ్లీ దరఖాస్తు పెట్టుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ రాజారాం ఎంపీఓ సవిత రెడ్డి, ఏవో నర్సింలు ఏపిఎం మనోహర్, పంచాయతీ సెక్రెటరీ, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

## – అదనపు రెవెన్యూ కలెక్టర్



**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)**అర్హులైన పేదలకు పథకాలు అమలు పరచడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) అన్నారు. గురువారం కామారెడ్డి మండలం నర్సన్నపల్లి, తాడ్వాయి మండలం సంతాయిపేట్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి పథకాలు అమలు కొరకు గ్రామసభలో జాబితాలను చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి వాటిలో అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో తెలియజేయాలని అన్నారు. ఇంతకు ముందు దరఖాస్తు సమర్పించనీ వారు ప్రస్తుత గ్రామసభల్లో ఏర్పాటుచేసిన కౌంటర్ లలో దరఖాస్తులు సమర్పించవచ్చనీ తెలిపారు. అట్టి దరఖాస్తులను తదుపరి పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

## – సబ్ కలెక్టర్ కిరణ్మయి




**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)**అర్హులైన పేదలకు పథకాలు అమలు పరచడం జరుగుతుందని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. గురువారం పెద్దకోడప్గల్ మండలం లింగంపల్లి, జుక్కల్ మండలం బంగారుపల్లి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో సబ్ కలెక్టర్ పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి పథకాలు అమలు కొరకు గ్రామసభలో జాబితాలను చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి వాటిలో అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో తెలియజేయాలని అన్నారు. ఇంతకు ముందు దరఖాస్తు సమర్పించనీ వారు ప్రస్తుత గ్రామసభల్లో ఏర్పాటుచేసిన కౌంటర్ లలో దరఖాస్తులు సమర్పించవచ్చనీ తెలిపారు. అట్టి దరఖాస్తులను తదుపరి పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుడి గంటల దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక



**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో అతి పవిత్రమైన శ్రీ రాజరాజేశ్వర గుడి గంటల దేవస్థానం నూతన కార్యవర్గాన్ని గురువారం గ్రామ వీడిసి అధ్యక్షులు సాయిలు అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నా రెడ్డి మహిపాల్ రెడ్డి, గౌరవాధ్యక్షులుగా బండి పోచయ్య, ఉపాధ్యక్షులుగా చిందం కృష్ణ, గాండ్ల రవి, సెక్రటరీగా పోతుల పెద్ద భాస్కర్ రెడ్డి, %జూ% కోశాధికారిగా చిదుర నరేష్, కార్యవర్గ సభ్యులను విడిసి అధ్యక్షులు శనిగరపు సాయిలు, ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి డి సి ఉపాధ్యక్షులు ప్రవీణ్, కార్యదర్శి రాజు, కోశాధికారి నర్సింలు, భాస్కర్ రెడ్డి, నరేందర్, సాకలి తిరుపతి, రాజేందర్, బాపురెడ్డి, మరియు గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిరుపేదలకు ప్రభుత్వ పథకాల అమలులో ప్రాధాన్యత

## – జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్







**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)** అర్హులైన నిరు పేదలకు ప్రభుత్వ పథకాలు అమలులో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం గాంధారి మండలం మాధవపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల అమలు నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు ఈ నెల 26 నుండి అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. భూములు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించడం జరుగుతుందని, ఉపాధి జాబ్ కార్డు కలిగి ఉండి, 2023–24 సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు పనులు చేసి ఉండాలని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కొరకు గత ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారికి, కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకోవడం కోసం, గతంలో దరఖాస్తు చేసుకోని వారు ప్రస్తుత గ్రామ సభల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో దరఖాస్తులు సమర్పించవచ్చనీ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కొరకు ఇండ్ల స్థలాలు ఉండి పక్క ఇళ్లు లేని నిరుపేదలు, ఇళ్ల స్థలాలు ఉండి పక్క ఇళ్లు లేని వారికి గ్రామ సభ ఆమోదం మేరకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి నాలుగు పథకాలలో అర్హులైన ముసాయిదా జాబితాలను గ్రామసభలో చదివి వినిపించడం జరుగుతుందని, వాటిపై ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నట్లయితే తెలియజేయాలని అన్నారు. పథకాలలో అర్హులైన వారికి అమలు పరచడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉందని, నీటి ట్యాంకు ఉన్నప్పటికీ గ్రామంలోని పైప్ లైన్ సరిగా లేవని తెలిపారు. స్వయం సహాయక బృందానికి సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవనం మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. గ్రామంలోని నిరుపేదలు అర్హత కలిగిన వృద్ధులకు ఫించన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ గ్రామ సభలో తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వర్, వ్యవసాయ సహాయ సంచాలకురాలు లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ విస్తరణ అధికారి సూర్య ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయి

## – స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)** అర్హులైన పేదలకు పథకాలు అమలు పరచడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మాచారెడ్డీ మండలం అక్కాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి పథకాలు అమలు కొరకు గ్రామసభలో జాబితాలను చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి వాటిలో అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో తెలియజేయాలని అన్నారు. ఇంతకు ముందు దరఖాస్తు సమర్పించనీ వారు ప్రస్తుత గ్రామసభల్లో ఏర్పాటుచేసిన కౌంటర్ లలో దరఖాస్తులు సమర్పించవచ్చనీ తెలిపారు. అట్టి దరఖాస్తులను తదుపరి పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# గ్రామ సభలలో లొల్లి

## మొదటికొచ్చిన పంచాయితీ

## గ్రామ సభలో అధికారులను నిలదీసిన గ్రామస్తులు


## అధికారులకు తలనొప్పిగా మారిన వైనం

**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)**ఉమ్మడి మండలం రామారెడ్డిసదాశివ నగర్ మండల కేంద్రాలలో జరిగిన గ్రామసభలు ప్రారంభం నుంచి మొదలు పెడితే సభ ముగిసే వరకు గ్రామసభలలో వాడివేడిగా ప్రజల నుండి వ్యతిరేకత, మాకేం తెలుసు ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభలో నిర్వహిస్తున్నాం అంటున్న అధికారులు, గురువారం రామరెడ్డి మండల కేంద్రంలోని పలు పంచాయతీలు అదేవిధంగా ఉమ్మడి సదాశినగర్ గ్రామాలలో ఉత్తనూర్ గ్రామ సభలో గందరగోళం గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా తులం బంగారం రుణమాఫీ ప్రశ్నల వర్షాన్ని కురిపించిన గ్రామస్తులు ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలం దాటుతున్న ఇస్తామన్న పథకాలు ఎందుకు ఇవ్వడం లేదంటూ అధికారులను నిలదీసిన జనం గ్రామంలో అనేకమంది రెండు లక్షలు రుణమాఫీ కాలేదని నిలదీసిన ప్రజలు ఎన్నిసార్లు దరఖాస్తులు తీసుకుంటారని అధికారులు ప్రశ్నించిన గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో నిజమైన లబ్ధిదారుల పేర్లు రాలేదని సభలో గందరగోళం దిగిన ప్రజలు



## రేషన్ కార్డులు అర్హులకు దక్కినపుడే..

# ఆహార భద్రత!



రాష్ట్రంలో జనవరి 21 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం మళ్ళీ ప్రజల వద్ద దరఖాస్తులు తీసుకుంటామని, గతంలో ప్రజాపాలనలో భాగంగా తీసుకున్న దరఖాస్తులను కూడా పరిగణనలో పెట్టుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తామనీ, ఇకపై అర్హులకు ఆహార భద్రత కార్డుగా ఇచ్చే స్మార్ట్ కార్డ్ వాడి రేషన్ దుకాణాల నుంచి బియ్యం తీసుకోవచ్చని కూడా నిర్ణయించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ వెబ్‌సైట్ అందిస్తున్న వివరాల ప్రకారం అంత్యోదయ అన్న యోజన, అన్నపూర్ణ కార్డులు సహా మొత్తం రేషన్ కార్డుల ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుత రాష్ట్ర జనాభా 3,81,00,000 మందిలో 2,81,63,759 మంది రేషన్ లబ్ధిదారులుగా ఉన్నారు. జీడీపీ, జీఎస్‌డీపీ ఆధారిత ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెరిగినట్లు ప్రభుత్వాలు చెప్పుకున్నప్పటికీ, దేశంలో పేదరికం, ఆకలి, నిరుద్యోగం తగ్గడం లేదు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు మన దేశం ఇంకా చాలా దూరంలో ఉంది. దేశంలో, రాష్ట్రంలో అనారోగ్య మరణాలు, అకాల మరణాలు పెరిగిపోతున్నాయి. స్త్రీలలో, పిల్లల్లో రక్తహీనత పెరుగుతున్నది. ఆహార భద్రత చట్టం కింద కార్బోహైడ్రేట్స్ అందించడానికి బియ్యం, గోధుమల లాంటివి నెలకు ఐదు కిలోలు ఉచితంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ చేస్తున్నప్పటికీ, నిజమైన పోషకాహార భద్రత మెజారిటీ ప్రజలకు ఇప్పటికీ అందడం లేదు. భారతదేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లక్షల కోట్లు ఖర్చు పెట్టి, ప్రజలకు చవక ధరలకు ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, దేశ జీడీపీలో ఆహార సబ్సిడీపై కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఖర్చు వాటా 2014%-%-15లో 0.9 శాతం కాగా, అది 2024%-%-25 నాటికి 0.6 శాతానికి పడిపోయింది. కరోనా కాలంలో ఒక్క సంవత్సరం 2020-%-%21లో మాత్రమే అది జీడీపీలో 2.7 శాతానికి చేరింది. నిజానికి కేంద్ర ప్రభుత్వం జీడీపీలో కనీసం 5 శాతం కేటాయించినా అన్ని ముఖ్యమైన ఆహార ఉత్పత్తులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు సబ్సిడీ ధరలపై అందించవచ్చు. సమగ్ర కుటుంబ సర్వే నివేదికపై మార్చి 2019లో ప్రభుత్వ ప్రెజెంటేషన్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు పొందడానికి అర్హులు ఎవరంటే%-% దళిత కుటుంబాలుబీ అత్యంత వెనుకబడిన ఆదివాసీ తెగల కుటుంబాలుబీ ఇతర గిరిజన కుటుంబాలుబీ దినసరి కూలీ కుటుంబాలుబీ ఇంట్లో ఒక్క గది మాత్రమే ఉన్న కుటుంబాలుబీ మట్టితో కట్టిన ఇల్లు, తాత్కాలిక షెల్టర్, పాక్షికంగా ధ్వంసం అయిన రెండు గదుల ఇల్లు ఉన్న కుటుంబాలుబీ అనాథలు, వికలాంగులు ఉన్న కుటుంబాలు, శాశ్వత నివాసం లేని సంచార జాతుల కుటుంబాలుబీ ఇతర చోట్ల శాశ్వత నివాసం ఉన్న సంచార జాతులుబీ ఇప్పటికీ వృత్తిలో ఉన్న చేతి వృత్తుల కళాకారులు. ఆహార భద్రత రేషన్ కార్డు మంజూరు చేయడానికి ప్రధాన మార్గదర్శకం గ్రామీణ ప్రాంతంలో లక్షన్నర లోపు ఆదాయంబీ పట్టణ, నగర ప్రాంతాలలో 2 లక్షల లోపు ఆదాయం కలిగి ఉండడం. ఈ ఆదాయాన్ని నిర్ధారించడానికి ప్రాతిపదిక%-% రెవెన్యూ శాఖ అధికారులు ఎంక్వైరీ చేసి ఆదాయ సర్టిఫికెట్ జారీ చేయటం. కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం కాకుండా, ఈ అధికారులకు మరో రూపంలో కుటుంబ ఆదాయాన్ని తెలుసుకునే మార్గమేమీ లేదు. రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి, ఒక కుటుంబానికి అతి తక్కువ ఆదాయం చూపిస్తూ ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ చేస్తే దానికి ఎంత క్రెడిబిలిటీ ఉన్నట్లు? తెలంగాణ గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రైవేట్ రంగ సంస్థలలో ముఖ్యంగా వివిధ వ్యాపార, వాణిజ్య, సేవా రంగ సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న దశలో నెలసరి వేతనంపై ఆధారపడి బతుకుతున్న వారి సంఖ్యపై ఎవరికీ స్పష్టత లేదు. అలాగే వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న పర్మినెంట్, క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్యపై కూడా స్పష్టత లేదు. వివిధ రాష్ట్రాల నుండీ తెలంగాణకు తరలివస్తున్న వలస కార్మికుల వివరాలను నమోదు చేసే యంత్రాంగం, విధానం కూడా లేదు.

ముఖ్యంగా పట్టణ, నగర ప్రాంతాలలో ప్రైవేట్ రంగంలో కార్మికుల, ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, వారికి ఆయా సంస్థలలో నియామక పత్రాలు, వేతన రసీదులు, సాంఘిక సంక్షేమ పథకాలు ఉండవు. పని గంటలు, సెలవులు కూడా నిర్దిష్టంగా ఉండవు. అదనపు పని గంటలు పని చేస్తే, అదనపు వేతనం చెల్లిస్తారన్న గ్యారంటీ లేదు. ఇవన్నీ ప్రైవేట్ రంగ ఉద్యోగులకు, కార్మికులకు అందేలా చూడాల్సిన బాధ్యత కార్మిక శాఖపై ఉంది. కానీ గత మూడు దశాబ్దాలుగా కార్మిక శాఖ ఆ బాధ్యత తనది కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందుతున్న వారి ఆదాయాలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఎంత మాత్రం లేదు. కాబట్టి రేషన్ కార్డు కావాలనుకున్న ప్రతి కుటుంబం మార్గదర్శకాలకు అనుగుణంగా స్వయం ప్రకటిత డిక్లరేషన్‌తో, ఆదాయం చెప్పి దరఖాస్తు చేసుకుంటున్నది. ఆయా కుటుంబాల వద్దకు ఎంక్వైరీకి వెళ్ళిన రెవెన్యూ సిబ్బంది, తమ విచక్షణతో దానిని ఆమోదించడమో తిరస్కరించడమో చేస్తున్నారు. కానీ నిజానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో దినసరి కూలీలను, పీస్ రేట్లపై పని చేస్తున్న హమాలీ కార్మికులను, ఇళ్ళలో పనిచేసే లక్షలాది మహిళా కార్మికులను, స్వయం ఉపాధి శ్రామికులను, ప్రైవేట్ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులను, ఉద్యోగులను, ప్రభుత్వ రంగ పరిశ్రమలలోనూ, ప్రభుత్వంలోనూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను, కార్మికులను, గత ఐదారేళ్లుగా కొత్తగా రంగంలోకి వచ్చిన గిగ్ అండ్ ప్లాట్‌ఫారం శ్రామికులను, ముఖ్యంగా రవాణా రంగంలో వచ్చిన ఓలా, ఊబర్ లాంటి ప్రైవేట్ సంస్థలలో స్వంత కారుతో, లేదా కారు కిరాయికి తీసుకుని జీవనోపాధి ఏర్పాటు చేసుకుని క్యాబ్ నడుపు కుంటున్న వారిని, ఇతర ప్రమాణాల రీత్యా పేదరికంలో ఉన్న వారిగా పరిగణించాలి. వారికి రేషన్ కార్డు మంజూరు చేయడానికి, ఇప్పటి వరకూ అమలైన మార్గదర్శకాలలో వెంటనే మార్పులు చేయాలి. కాబట్టి గ్రామీణ ప్రాంతంలో రేషన్ కార్డు జారీకి కుటుంబానికి ప్రస్తుతమున్న సంవత్సరానికి లక్షన్నర ఆదాయ పరిమితిని మూడు లక్షల రూపాయలకు, పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి ప్రస్తుతమున్న రెండు లక్షల ఆదాయ పరిమితిని మూడు లక్షల అరవై వేల రూపాయలకు పెంచాలి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఈ వేతనం లోపు ఉన్న కుటుంబాలకు ఆహార భద్రత కోసం రేషన్ కార్డు అందేలా చర్యలు చేపట్టాలి. గ్రామీణ ప్రాంతంలో భూముల విలువలు పెరిగిన మాట నిజమే కానీ, వ్యవసాయంపై ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. ఎన్‌ఎస్‌ఎస్ఓ నివేదిక ప్రకారం ఐదు ఎకరాలలోపు రైతు కుటుంబ ఆదాయం నెలకు రూ. 9400 మాత్రమే. పైగా చాలా కాలంగా తెలంగాణ రాష్ట్ర భూములలో మాగాణి, మెట్ట భూముల వర్గీకరణ చేయడం లేదు. కాబట్టి, రేషన్ కార్డు జారీకి ఇప్పటి వరకూ ఉన్న మాగాణి మూడు ఎకరాలు, మెట్ట ఏడున్నర ఎకరాలు అనే నిబంధన తొలగించి, 5 ఎకరాలలోపు సన్న, చిన్నకారు రైతులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి. ఇంట్లో ఉన్న గదుల సంఖ్యను బట్టి ఒక నిర్ధారణకు రావడం కూడా పారదర్శకంగా లేదు. ఇది కూడా అధికారుల విచక్షణపై మాత్రమే అమలయ్యే నిబంధన. సిబ్బంది అవినీతికి అవకాశం ఇచ్చే నిబంధన. కాబట్టి సిబ్బంది విచక్షణాధికారం నుండీ దీనిని తొలగించి, ఇంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఆధారంగా, 100 చదరపు మీటర్ల లోపు ఇళ్లను లేదా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం ఉండే ఇళ్లను (రెండిటిలో ఏదైనా) రేషన్ కార్డు పొందడానికి అర్హమైన ఇళ్లుగా పరిగణనలో పెట్టుకోవాలని వచ్చిన ఒక సూచనను చర్చకు స్వీకరించాలి. నిజానికి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి చిన్న ఇల్లు ఉండడం ఒక హక్కుగా మారాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాపితంగా ఇళ్ళు లేని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని అంటోంది. ఈ నేపథ్యంలో స్వంత ఇంటి విస్తీర్ణంపై రేషన్ కార్డు జారీకి నిబంధనలలో తగిన సవరణలు చేయాలి. అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వడం ఎంత అవసరమో, అనర్హులకు తొలగించడం కూడా అంతే బాధ్యతగా చేయాలి. లేకపోతే వేల కోట్ల నిధులు దుర్వినియోగం అవుతాయి. అలాగే రేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియను అర్హులైన పేదలు దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా నిరంతరం కొనసాగించాలి. ఎప్పటికప్పుడు తగిన విచారణ చేసి కార్డులు మంజూరు చేయాలి.

## జీవితంపై విరక్తితో వివాహిత ఆత్మహత్య



**నాగిరెడ్డి పేట్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** జీవితంపై విరక్తి చెంది చెరువులో పడి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని ఎర్రగుంట తండాలో చోటు చేసుకుంది. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మలావత్ రామచందర్ రెండవ భార్య రేణుకను 10 సంవత్సరాల క్రితం పాపన్నపేట మండలం నుంచి వివాహం చేసుకున్నాడు. కాగా ఈ దంపతులకు ఇద్దరు సంతానం. రామచంద్ మొదటి భార్య కుమారుడు సూర్య అతని భార్య గంగి, రామచందర్ ముగ్గురుకలిసి రేణుకను మానసికంగా శారీరకంగా వేధించే వారిని, వేధింపులు తాళలేక కొద్ది రోజుల క్రితం రేణుక తన పుట్టింటికి వెళ్లడంతో గత నెల రామచందర్ పెద్దల సమక్షంలో మాట్లాడి తన భార్యను తీసుకు వచ్చాడని, బుధవారం వేధింపులు తాళలేక జప్తి జానకంపల్లి ఊరు చెరువులో పడి ఆత్మహత్య చేసుకుందని మృతురాలు తండ్రి దేవసోత్ ధన్ సింగ్ తెలిపారు. తన కూతురు మృతికి భర్త రామచందర్ అతని కుమారుడు సూర్య కోడలు గంగి కారణమని మృతురాలు తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గ్రామ సభలలో జరిగిన వివరాలను డాటా ఎంట్రీ నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన ప్రజా పాలన గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయని అట్టి వివరాలు గ్రామ సభలు ఆమోదంతో, విచారణలు చేపట్టిన తరువాత డేటా ఎంట్రీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం సాయంత్రం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, వ్యవసాయ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాలుగు పథకాలకు సంబంధించిన వాటిపై గ్రామ, వార్డు సభల్లో విచారణ చేపట్టిన పిదప వచ్చిన ఆక్షేపణలు, అభ్యంతరాలను పరిశీలించి డేటాను ఆన్ లైన్ లో పొందపరచాలని తెలిపారు. రేపటితో సభలు ముగిసిపోనుండడంతో డేటా ఎంట్రీ త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ నెల 26 నుండి పథకాలు ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ రోజు వరకు అయిన సభల్లో వచ్చిన వివరాలను పకడ్బందీగా ఆన్లైన్ లో ఎప్డేట్ చేయాలని అన్నారు. జిల్లాలో సమస్యలు తలెత్తకుండా గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నందులకు యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి ఆశయ సాధనాలను యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా మర్చిపోని మహనీయుల ఘట్టం అని కొనియాడారు. సుభాష్ చంద్ర బోస్ అడుగుజాడలలో యువత నడవాలని అన్నారు. యువతకు స్ఫూర్తి నేతాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

